# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – II
## TENTH CLASS TELUGU MODEL PAPER
## PAPER - I

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచనలు: i) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటలు జవాబులు రాయడానికి సమయం కేటాయించారు.

ii) పార్టు - A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

iii) పార్టు - B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో జవాబులు రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30

**I. అవగాహన – ప్రతిస్పందన** **12 మార్కులు**

**1. కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 4 = 4**

తన చూపంబుధి మీద జాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటి సీమంబులన్ బూన్చితో
కనభోవీధికి బెంచి యంఘ్రు లిటియంగా బెట్టి బిట్టాది గ్ర
క్కున నక్కొండ యడంగ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించు చోన్

(లేదా)

పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండి పుడిచ్చి నంతలోc
దిట్టక దీనదేహులను తేటగ లాలనజేసి, యన్నమున్
పెట్టు వివేకి మానసముc బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిcబొందుc దరిగొండ నృసింహా! దయాపయోనిధీ!

**2. కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 4 = 4**

నీరము తప్త లోహమున ....................
.................
..................
..................

(లేదా)

అనల జ్యోతుల నీ పతివ్రత .....................
........................
.........................
........................ దుశ్చారిత్రముల్ సాగునే!

**కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **$4 \times 1 = 4$**

పడమటి కొండ కొన కొమ్ము మీద బంతిలా వెలిగిపోతున్నాడు సూర్యుడు. మరికాసేపటిలో కాలపురుషుడి కాలి తన్నుతో కొండ కావల పడి లోకాన్ని నిండు చీకటితో నింపేవాడు - చావు తెలివి అన్నట్లుగా మబ్బు తునకలకు చుట్టూ జరీ అంచు చుట్టాడు. ముగ్ధమనోహరంగా ఉంది పడమటి దిశ. అప్పుడప్పుడే చెట్ల మీద చేరుతున్న పక్షులు అరుస్తున్నాయి. ప్రార్థనాలయంలోనేమో తంబుర శ్రుతి సవరింపు సన్నగా వినిపిస్తూ ఉంది. ఆయన చెబుతున్నాడు. నేను వింటున్నాను.

ప్రశ్నలు:

**3.** మబ్బు తునకలకు జరీ అంచు చుట్టిందెవరు?

**4.** ప్రార్థనాలయంలో ఏం వినిపిస్తుంది?

**5.** పై పేరాలో ఏ ప్రకృతి దృశ్యాన్ని రచయిత వర్ణించాడు?

**6.** పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత **18 మార్కులు**

**i) కింది అన్ని ప్రశ్నలకు 5 – 6 వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

**ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.** **$4 \times 2 = 8$**

**7.** ధన్యుడు పాఠ్యభాగ రచయిత గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

**8.** 'సముద్రలంఘనం' పాఠం ఏ ప్రక్రియకు చెందిందో, ఆ ప్రక్రియ గురించి వివరించండి.

**9.** 'ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మన నేస్తాలు' సమర్థించండి.

**10.** భారతదేశానికి అదృష్ట కల్పలతలైన ఉత్తమ స్త్రీలలో ఇద్దరి గురించి మీ పాఠం ఆధారంగా రాయండి.

★ **i) కింది ప్రశ్నల్లో ఒక్కోదానికి 10 – 12 వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **$2 \times 5 = 10$**

**ii) ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.**

**11.** మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని సమర్థిస్తూ రాయండి.

**(లేదా)**

వెన్నెల పాఠం ఆధారంగా కవి వెన్నెలను వర్ణించడానికి ఏయే అంశాలు ఎన్నుకున్నాడో తెలపండి.

**12.** 'గోరంత దీపాలు' కథ ఆధారంగా వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుడి మధ్య ఉండే సంబంధాన్ని, అనురాగం గురించి రాయండి.

**(లేదా)**

నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఎన్నుకోవడానికి కారణాలు తెలపండి.

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 10

**III. భాషాంశాలు**

కింది గీత గీసిన పదాలకు సరైన సమాధానాన్ని బ్రాకెట్లలో గుర్తించండి. $20 \times \frac{1}{2} = 10$

13. రుగ్మత ఉన్న ఈ సమాజం (అర్థం గుర్తించండి) ( )
 A) ధనం B) జబ్బు C) తేడాలు D) భేదాలు

14. 'కరవటంబున' జగదండ ఖండ మమరె (అర్థం గుర్తించండి) ( )
 A) భరిణె B) పళ్లెం C) గాజులు D) చీకటి

15. కార్తీక పౌర్ణమి రోజు కౌముది అద్భుతంగా ఉంటుంది (సమానార్థక పదాలు గుర్తించండి) ( )
 A) తిమిరం, చీకటి B) కడలి, అంబోధి
 C) వెన్నెల, చంద్రిక D) మేఘం, అంబుదం

16. మిన్నులు పడిన చోటు నుంచి (సమానార్థక పదాలు గుర్తించండి) ( )
 A) గ్రహం, శకలం B) వెలుగు, కాంతి
 C) కడలి, సంద్రం D) ఆకాశం, గగనం

17. పురంధ్రీ లలామ (వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి) ( )
 A) గృహమును ధరించునది B) నీటిని ధరించునది
 C) శివుని భార్య D) విష్ణువు భార్య

18. 'పున్నామ నరకం నుంచి రక్షించేవాడు' ఎవరు? (వ్యుత్పత్త్యర్థక పదాన్ని గుర్తించండి) ( )
 A) పున్నాగ B) పురుహూతుడు
 C) పుత్రుడు D) దేవుడు

19. భక్తి గౌవరములతో పల్కె (వికృతిని గుర్తించండి) ( )
 A) గావరము B) గావమురు C) గారవము D) గౌవరము

20. అనయము దోసము (ప్రకృతిని గుర్తించండి) ( )
 A) దోసం B) విషం C) దొషం D) దోషం

21. పుట్టలో నుంచి వస్తున్న కుండలిని, పింఛం విప్పిన కుండలి చూసింది (నానార్థాలు గుర్తించండి) ( )
 A) పాము, ఏనుగు B) నెమలి, గద్ద
 C) పాము, నెమలి D) నక్క, నెమలి

22. కృషితో నాస్తిదుర్భిక్షమ్ (నానార్థాలు గుర్తించండి) ( )
 A) వ్యవసాయం, ప్రయత్నం B) ప్రయత్నం, కరవు
 C) అనావృష్టి, కరవు D) అతివృష్టి, వరదలు

23. 'అ, ఇ, ఉ, ఋ అవే వర్ణాలు పరమైతే వాటి దీర్ఘాలు ఏకాదేశమవుతాయి' (ఇది ఏ సంధి సూత్రం) ( )
 A) గుణసంధి B) సవర్ణదీర్ఘసంధి
 C) అకారసంధి D) ఇకారసంధి

**24.** పూరెమ్మ అందంగా ఉంది. **(విడదీసిన రూపాన్ని గుర్తించండి).** ( )

A) పూ + రెమ్మ B) పూ + కొమ్మ

C) పూవు + రెమ్మ D) పూవు + కొమ్మ

**25.** ద్వంద్వ సమాసానికి ఉదాహరణను గుర్తించండి. ( )

A) కూరగాయలు B) పంకజనాభుడు C) దాశరథి D) అర్ధరాత్రి

**26.** 'నాలుగు దిక్కులకు' నీవే దిక్కు. **(ఏ సమాసం)** ( )

A) బహువ్రీహి B) షష్ఠీతత్పురుష C) ద్విగు D) కర్మధారయ

**27.** మత్తేభం **(గణాలు గుర్తించండి)** ( )

A) భ ర న భ భ ర వ B) న జ భ జ జ జ ర

C) స భ ర న మ య వ D) ఏదీకాదు

**28.** ఆటవెలది యతిస్థానం ఎన్నో అక్షరం? ( )

A) 10వ అక్షరం B) 5వ గణం 1వ అక్షరం

C) 4వ గణం 1వ అక్షరం D) 3వ గణం 1వ అక్షరం

**29.** మంత్రములతో **(ఏ గణమో గుర్తించండి)** ( )

A) ర B) య C) స D) భ

**30.** 'దనుజూడ శేషుండు తలుపులు దెటిచిన బలి మంది రంబు వాకిలి యె యనగ' **(అలంకారం గుర్తించండి)** ( )

A) ఉపమాలంకారం B) రూపకాలంకారం

C) ఉత్ప్రేక్షాలంకారం D) అతిశయోక్తి అలంకారం

**31.** జాతి, గుణ క్రియాదులను వర్ణించే అలంకారం ఏది? ( )

A) అర్థాంతరన్యాస B) స్వభావోక్తి C) శ్లేష D) ఉపమా

**32.** 'వృత్యనుప్రాస' అలంకారానికి ఉదాహరణ గుర్తించండి. ( )

A) మిమ్ముమాధవుడు రక్షించుగాక

B) చూరుకు, తేరుకు, యేరుకు, నారుకు నర వరులిలలోన్

C) శ్రీనాథు వర్ణించు జిహ్వాజిహ్వ

D) అనాథ నాథ నీకు వంద వందనములు

**రచయిత: కె. లీలా కుమార్**